

'తెలంగాణలో వచ్చేది కారు గుర్తు.. తెలంగాణను నడిపేది కేసీఆర్' ఆడియో సీడీని ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్



తంగళ్లపల్లిలో నిర్వహించిన రోడ్‌షోకు హాజరైన కార్యకర్తలకు నమస్కరిస్తున్న మంత్రి కేటీఆర్, పక్కన ఎంపీపీ మానస, జడ్పీటీసీ మంజుల



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కామారెడ్డి నాయకులు

# ఆశీర్వదించండి..

## మరింత అభివృద్ధి చేస్తా

- నియోజకవర్గాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుత
- మీరు తలెత్తుకునేలా చేసాను
- మీతోనే నాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- తంగళ్లపల్లి రోడ్‌షోలో మంత్రి కేటీఆర్




సిరిసిల్ల పట్టణంలోని ఒకటో వార్డులో నాలుగు సంఘాలకు చెందిన తీర్మాన పత్రాలను మంత్రి కేటీఆర్‌కు అందిస్తున్న ఆయా సంఘాల నాయకులు

సిరిసిల్ల/ సిరిసిల్ల రూరల్, నవంబర్ 15: 'తొమ్మిదిన్నరేండ్లుగా మీరు తలెత్తుకునేలా పనులు చేశాను. మీరిచ్చిన ఈ గౌరవంతోనే నాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. మీరంతా ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేసి సిరిసిల్లను దేశంలోనే నంబర్‌వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుత' అని మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో సాయంత్రం రాత్రి 7 గంటలకు నిర్వహించిన రోడ్‌షోలో ప్రసంగించారు. కాగా మంత్రి కేటీఆర్‌కు తంగళ్లపల్లి ప్రజలు బతుకమ్మలు, బోనాలు, డప్పుచప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. పదిహేనేండ్లుగా బీ బిడ్డగా ఆశీర్వదించడంతోనే ఎమ్మెల్యే అయ్యానని, కేసీఆర్ దయతో మంత్రిని అయ్యాయని అన్నారు. మంత్రిగా తన వంతు శాయశక్తుల అభివృద్ధికి కృషి చేశానని, సిరిసిల్ల అంటేనే గౌరవం పెంచానని పేర్కొన్నారు. మంత్రితో పాటు పార్టీ బాధ్యతలు కూడా అప్పగించడంతో రాష్ట్రం అంతా తిరుగాల్సి ఉందన్నారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేసుకోవడానికి ఇతర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించాల్సి ఉందని తెలిపారు. మీరంతా పెద్ద మనస్సుతో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యకర్తలు నెలవిడిచి సాము చేయరాదని, ఎవరి గ్రామంలో వారు ఉంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతీ ఒక్క నాయకుడు తానే కేటీఆర్ అనుకొని రానున్న రోజులు కష్టపడి పనిచేసి, ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేయించాలని కోరారు. తొమ్మిదిన్నర ఏండ్లలో సిరిసిల్ల ఎట్లా మారిందో అభివృద్ధి మీ కండ్ల ముందు ఉందన్నారు. సిరిసిల్ల-తంగళ్లపల్లి వంతెన కింద నీరు నిలువ ఉన్న జల దృశ్యం కన్పిస్తుందని గుర్తు చేశారు. నేను ఎక్కడికి పోయినా సిరిసిల్ల ఎమ్మెల్యేగానే నాకు గుర్తింపు అని చెప్పారు. సిరిసిల్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామన్నారు. మెడికల్, నర్సింగ్, అగ్రి కల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, జిల్లెల్లలో వ్యవసాయ కళాశాల వస్తాయి అనుకున్నామా? అని అన్నారు. సిద్దిపేట వరకు రైలు వచ్చిందని, త్వరలో తంగళ్లపల్లి వరకు వస్తుందని తెలిపారు. ఈ ప్రాంత యువకులకు ఉపాధి కోసం అపెరల్ పార్క్‌ను ఏర్పాటు చేశామని, డిసెంబర్ 3 తర్వాత చీర్లవంచ, చింతల్‌ఠాణలోని దాదాపు ఐదు వేల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. మూడు గంటలు కరెంట్‌ను నమ్మి మోసాపోదామా? అన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు 11 సార్లు అవకాశం కల్పించామని, వారు ఏమీ వెలుగబెట్టారని ప్రశ్నించారు. ఆ పార్టీకి అవకాశం ఇస్తే అది భస్మాసుర హస్తమేనని తెలిపారు. ప్రధాని మోదీ గ్యాస్ సిలిండర్‌ను ₹800కు పెంచాడని తెలిపారు. సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తే ₹400కే సిలిండర్ ఇచ్చి మిగితా ₹400 కేసీఆర్ భరిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓట్ల కోసం పగటి వేషాగాళ్లల వస్తున్నారని, వారిని నమ్మవద్దని అభ్యర్థించారు. ప్రతిపక్షాల నేతలు చెప్పే మాటలను విని మోసపోవద్దని, మోసపోతే గోసపడతామని హెచ్చరించారు. బుధవారం జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లి సెంచరీ కొట్టాడని, బీఆర్ఎస్ కూడా రానున్న ఎన్నికల్లో సెంచరీ కొడుతుందని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ప్రతి గ్రామానికి, ప్రతి గడపను తట్టాలని, ప్రతి ఓటరును కలువాలని ఉందని, కానీ రాష్ట్రంలోని బాధ్యతలతో రాలేకపోతున్నానని వాపోయారు. తనను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదేనని తెలిపారు. రోడ్ షోలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచు అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, పట్టణాధ్యక్షుడు బండి జగన్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకటరావు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, నాయకులు పుర్మాణి రామలింగారెడ్డి, పడిగెల రాజు, మోర నిర్మల, మోహన్‌రెడ్డి, మిరాల భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి బీజేపీ, కాంగ్రెస్ నేతలు

కోనరావుపేట, నవంబర్ 15: మండల కేంద్రంలో మల్కపేట, నాగారం, ధర్మారం గ్రామాలకు చెందిన 80మంది బీజేపీ, కాంగ్రెస్ నేతలు మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈమేరకు మల్కపేట గ్రామానికి చెందిన బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి ఒగ్గు ప్రభాకర్‌తో పాటు పలువురికి మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బీఆర్ఎస్‌లో చేరికల జోష్

సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో కామారెడ్డికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కామారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ముజీబ్ ఆధ్వర్యంలో డాక్టర్ పుట్ట మల్లికార్జున్, వక్ఫ్‌బోర్డ్ మాజీ చైర్మన్ హిదాయత్ అలీ, మైనార్టీ అధ్యక్షుడు మెయిజుల్లా, మాజీ కౌన్సిలర్ నజీర్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు హిజాజ్‌ఖాన్, కార్యదర్శి మహ్మద్ సలీం షరీఫ్, యూత్ అధ్యక్షుడు ఇబ్రహీం తదితర నాయకులకు మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కామారెడ్డికి చెందిన డాక్టర్ మల్లికార్జున్ రూపొందించిన 'తెలంగాణలో వచ్చేది కారు గుర్తు.. తెలంగాణను నడిపేది కేసీఆర్' ఆడియో సీడీని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు.

### కుల సంఘాల ఏకగ్రీవ మద్దతు

జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డుకు చెందిన పలు కుల సంఘాలు మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ఒకటో వార్డు కౌన్సిలర్ పోచవేని సత్య ఆధ్వర్యంలో శ్రీకృష్ణ యాదవ, అంబేద్కర్ మాల సంఘం, మాదిగ కుల సంఘం, రగుడులోని మైనార్టీ సంఘాలు మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ఏకగ్రీవం చేసిన పత్రాలను మంత్రి కేటీఆర్‌కు అందించారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, టీపీటీడీసీ చైర్మన్ గూడూరు ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, పోచవేని ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బొట్టు పెట్టి.. ఓటు అభ్యర్థించి



సుద్దాల గ్రామంలో కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న చల్మెడ కూతురు నివేదిత, మాజీ సర్పంచులు, నాయకులు

కోనరావుపేట, నవంబర్ 15: వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా చల్మెడ కూతురు నివేదిత, మాజీ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు మండలంలోని సుద్దాల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలకు నుదుటున బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ సర్పంచ్ దేవలక్ష్మి, ఎంపీటీసీ కాశవేణి మమత, మాజీ సర్పంచ్ కచ్చకాయల మంజుల, ఉప్పుల శ్రీనివాస్, కచ్చకాయల మహేశ్, ఉప్పుల ప్రదీప్, కాశవేణి మహేశ్‌యాదవ్, ఎర్రవెల్లి విజయ్, శ్రీనివాస్‌గౌడ్, అంజయ్య, పన్నాల లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

## కారు జోరుతో ప్రతిపక్షాలకు బేజారె

బోయినపల్లి, నవంబర్ 15: కారు జోరుతో ప్రతిపక్షాలు బేజారవుతున్నాయని ఎంపీపీ వేణుగోపాల్ పేర్కొన్నారు. బోయినపల్లి మండలం విలాసాగర్‌లో బుధవారం చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమెల్యే సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. బోయినపల్లి మండలం మరింత అభివృద్ధి చెందాలంటే ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదగంటి సురేందర్‌రెడ్డి, పర్లమల్లి మధు, దుమాల రామస్వామి, దొబ్బల ప్రసాద్, తిరుపతి, కొంకటి మధు, బొడ్డు గంగారం, పొత్తూరు సుభాష్, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.



విలాసాగర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ వేణుగోపాల్, తదితరులు

## రాజన్న సన్నిధిలో రెవెన్యూ చీఫ్ సెక్రటరీ

వేములవాడ టౌన్, నవంబర్ 15: వేములవాడలోని పార్వతీ రాజరాజేశ్వరస్వామివారిని బుధవారం రెవెన్యూ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో వారు రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అద్దాల మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించగా, ఈవో కృష్ణప్రసాద్ స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట వేములవాడ ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ మహేశ్‌కుమార్, ఆర్ఐ సతీశ్‌కుమార్, ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సంకేపల్లి పవన్, అల్లి శంకర్ తదితరులు ఉన్నారు.



రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుంటున్న రెవెన్యూ చీఫ్ సెక్రటరీ దంపతులు

## యోగాతో ఏకాగ్రత

వేములవాడ టౌన్, నవంబర్ 15: యోగా విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచుతుందని రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం రాజన్న ఆలయ అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీరాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థలో ఉచిత యోగా శిక్షణ శిబిర కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడారు. మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి యోగాను అభ్యసించి నిత్యం సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ ఆవుల మల్లారెడ్డి, యోగా గురువు ఎలిగేటి కృష్ణ, శ్రీనివాస్, ఉపన్యాసకులు డాక్టర్ సందెవేని తిరుపతి, వార్డెన్ రమేశ్, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.